# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 29-04-2018**

రాష్ట్రంలోని కార్మికులందరికీ ఇఎస్ఐ సదుపాయం కలిగే విధంగా విధానం రూపొందించాలని ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు అధికారులను ఆదేశించారు. భవన నిర్మాణ కార్మికులకు భీమా అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో కార్మికుల సంక్షేమంపై ముఖ్యమంత్రి శనివారం ప్రగతి భవన్ లో సమీక్ష నిర్వహించారు. కార్మిక శాఖ మంత్రి శ్రీ నాయిని నర్సింహారెడ్డి, ప్రభుత్వ ముఖ్య సలహాదారు శ్రీ రాజీవ్ శర్మ, ముఖ్య కార్యదర్శి శ్రీ నర్సింగ్ రావు, కార్యదర్శి శ్రీ నదీమ్, ఎమ్మెల్యేలు శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు, శ్రీ విఠల్ రెడ్డి, శ్రీ శ్రీనివాస గౌడ్, శ్రీ రవీందర్ కుమార్, శ్రీ జీవన్ రెడ్డి, శ్రీ ప్రశాంత్ రెడ్డి, శ్రీ మంచిరెడ్డి కిషన్ రెడ్డి, సీఎంఓ ప్రత్యేక కార్యదర్శి శ్రీ భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో సంఘటిత, అసంఘటిత కార్మికులు ఎంత మంది ఉన్నారు? ఏ రంగంలో ఎంత మంది ఉన్నారు? వారి ఆరోగ్యం, సంక్షేమం, భీమా విషయంలో ప్రస్తుతం తీసుకుంటున్న చర్యలేమిటి? అనే విషయంలో అధికారులు సమగ్ర నివేదిక రూపొందించాలని సీఎం ఆదేశించారు. ప్రస్తుతం కార్మికుల్లో ఎంత మంది ఇఎస్ఐ ప్రయోజనాలు పొందుతున్నారో తేల్చి, మిగతా వారికి కూడా ఇఎస్ఐ సౌకర్యం కల్పించేందుకు కార్యాచరణ రూపొందించాలని సూచించారు. భవన నిర్మాణ కార్మికులకు కూడా ఇఎస్ఐ సదుపాయం కల్పించాలని చెప్పారు. కార్మికులందరి ఆధార్ కార్డులను అనుసంధానం చేయాలని, కార్మిక శాఖలో రిజిస్ట్రేషన్ చేయించాలని చెప్పారు. మేడే తర్వాత మరోసారి సమావేశమై కార్మికుల సంక్షేమం కోసం కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు సీఎం వెల్లడించారు.

**సిపిఆర్ఓ టు సిఎం**